ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ జనతా పార్టీ సంకల్ప్ పత్ర్ పేరుతో ఈరోజు తన ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసింది.
2. బిజేపి మ్యానిఫెస్టో యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదలకి అంకితమని ప్రధానమంత్రి, బిజేపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ అన్నారు.
3. విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు ఈ నెల ఇంతవరకు భారత మార్కెట్లలో 13 వేల కోట్ల రూపాయలకు పైగా స్టాక్స్ కొనుగోళ్ళు జరిపారు.
4. పశ్చిమాసియా ప్రాంతంలో అన్నీ దేశాలు సంయమనం పాటించి యుద్ధం రాకుండా నివారించాలని గల్ఫ్ సహకార సమితి పిలుపునిచ్చింది.

----------

**BJP – MANFESTO:** వచ్చే లోక్ సభ ఎన్నికలకుగాను 'సంకల్ప్ పత్ర్' పేరిట బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్టీ అధ్యక్షుడు జె.పి.నడ్డా, పార్టీ సీనియర్ నేతలు రాజ్ నాధ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్ సమక్షంలో మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఉమ్మడి పౌరస్మృతి, ఒక దేశం - ఒక ఎన్నిక, ఒకటే ఓటరు జాబితాతో పాటుగా గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద, వచ్చే ఐదేళ్ళ పాటు ఉచిత రేషన్ సౌకర్యాన్ని కొనసాగించనున్నట్ల, ఆయుష్మాన్ భారత్ యోజన పరిధిలోకి వృద్ధులను తీసుకువచ్చే వాగ్దానాలను 'సంకల్ప్ పత్ర్' లో హామీ ఇచ్చింది. దీంతోపాటు గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించి మూడు కోట్ల

లక్షాధికారిణులను చేసే పథకం పైన, ప్రధానమంత్రి, సూర్యఘర్ యోజన కింద విద్యుత్ బిల్లులు మాఫీ చేసే అంశంపైన సంకల్ప పత్ర్ ప్రధానంగా దృష్టి సారించింది. భారత్ ను ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అంతర్జాతీయ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని బీజేపీ సంకల్ప పత్ర్ లో హామీ ఇచ్చింది. దేశంలోనే తొలి మానవ సహిత అంతరిక్ష విమానయాన మిషన్ గగన్ యాన్ ను ప్రారంభిస్తామని, చంద్రుడిపైకి వ్యోమగామిని పంపుతామని బీజేపీ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. “భారతీయ అంతరిక్ష స్టేషన్” ను స్థాపిస్థామని, రెండవ రాకెట్ లాంచ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని కూడా వాగ్ధానం చేసింది. ‘మౌసమ్’ పేరిట జాతీయ వాతావరణ మిషన్ ను ప్రారంభించి భారత్ ను అన్ని వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తామని అధికార పార్టీ చెప్పుకొచ్చింది. ఈశాన్య ప్రాంతాల్లో శాంతిని పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటిస్తూనే దశలవారీగా సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం – ఎఎఫ్ఎస్ పి ఎ ని ఉపసంహరిస్తామని బీజేపీ తెలిపింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశానికి మూల స్తంభాలైన యువత, మహిళలు, రైతులు, పేదలకు సంకల్ప పత్ర్ సాధికారత కల్పిస్తుందని అన్నారు. సంకల్ప పత్ర్ పౌరజీవన గౌరవం, నాణ్యతలపైనే దృష్టి సారిస్తుందని ప్రధానమంత్రి తెలిపారు. 70 ఏళ్ళకు పైబడ్డ వృద్ధులను, ట్రాన్స్ జెండర్లను ఆయుష్మాన్ భారత్ యోజన పరిధిలోకి తీసుకురావాలని తమ పార్టీ నిర్ణయించినట్లు నరేంద్రమోదీ చెప్పారు. జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో తమ పార్టీ ఎన్నడూ వెనుకంజ వేయదన్నారు.

**PM - Piparia MP:** బిజేపి మనిఫెస్టో యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదలకి అంకితమని ప్రధానమంత్రి, బిజేపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ అన్నారు. సామాజిక భౌతిక డిజిటల్ మౌలిక సదుపాయాలను పెంచడం అనేది బీజేపీకి అత్యధిక ప్రాధాన్యత ఆయన చెప్పారు మధ్యప్రదేశ్లోని నర్మదాపురం జిల్లాలోని పిపారియా లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి రానున్న ఐదు ఏళ్ళలో ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను

కొనసాగిస్తుందని చెప్పారు ఈరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి గురించి ప్రస్తావిస్తూ మోదీ ఆధునిక భారతదేశానికి ఆయన చేసిన కృషికి బిజెపి ప్రభుత్వం కొత్త గుర్తింపు ఇచ్చిందని చెప్పారు. ప్రజలు మొబైల్ ఫోన్ల ద్వారా చేసే డిజిటల్ చెల్లింపుల పథకానికి భీమ్ యూపీఐ అని బాబాసాహెబ్ పేరు పెట్టారని ఆయన గుర్తు చేశారు. దేశ రాష్ట్రపతి ఒక గిరిజన కుటుంబానికి చెందిన కుమార్తె కావడం కూడా బాబాసాహెబ్ రూపొందించిన రాజ్యాంగం వల్లే సాధ్యపడిందని ఆయన అన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జాతీయ గిరిజన దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది అని కూడా మోడీ గుర్తు చేశారు.

**CONG REAX BJP MANIFESTO:** వచ్చే లోకసభ ఎన్నికల కోసం బీజేపీ విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది . "సంకల్ప పత్ర్ " అబద్ధాల పుట్ట అని కాంగ్రెస్ నేత సుప్రియ ప్రినాటే ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మీడియాలో మాట్లాడుతూ ఆమె, బీజేపీ మేనిఫెస్టోలో ఉద్యోగ కల్పన ఊసే లేదని వ్యాఖ్యానించారు. కనీస మద్దత ధరకు చట్టబద్ధమైన గ్యారంటీ, ద్రవ్యోల్బణ నియంత్రణ వంటి అంశాలపై బీజేపీ మౌనం వహించిందని సుప్రియ విమర్శలు గుప్పించారు. సంకల్ప్ పత్ర్ పేరిట బీజేపీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో విలువ లేని ఓ బ్యాంకు ఇచ్చిన చెల్లని చెక్కు లాంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసి సందేశంలో రేవంత్ రెడ్డి, 2004లో బీజేపీ భారత్ వెలిగిపోతోందని నినాదం ఇచ్చింది, ఇప్పుడు 'వికసిత్ భారత్' అని ఆ నినాదాన్ని మార్చిందని ఎద్దేవా చేశారు.

**ELECTIONS:** లోక్సభ ఎన్నికల మొదటి విడతకు ప్రచారం ఉధృతంగా సాగుతోంది. మొదటి విడతలో 17 రాష్ట్రాలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్సభ స్థానాలకు సిక్కిం లో 32 శాసనసభ నియోజకవర్గాలు అరుణాచల్ ప్రదేశ్ లో 60 శాసనసభ నియోజకవర్గాలకు ఏప్రిల్ 19వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ప్రధానమంత్రి బీజేపీ సీనియర్

నాయకుడు నరేంద్ర మోడీ ఈరోజు మైసూర్ లో ర్యాలీ నిర్వహిస్తున్నారు అనంతరం మంగుళూరులో ఆయన రోడ్ షో జరుపుతారు.

**BIHAR CAMPAIGNING:** బీహార్ లోని జమ్ముయీనవాడా ఔరంగాబాద్ గయ పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మొదటి విడతకు ప్రచారం ఉదృతంగా సాగుతోంది. అన్ని పార్టీల అగ్ర నాయకులు ప్రముఖ ప్రచారకర్తలు ప్రచారంలో పాల్గొంటున్నారు బంక లో లోక్ జనశక్తి పార్టీ రాం విలాస్ వర్గం అభ్యర్థి జనతా దళ్ యునైటెడ్ తరఫున ప్రచారం చేశారు. తన ప్రచారంలో ఆయన ప్రధానంగా రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని వెనుకబడిన తరగతులకు ఈ పార్టీలు వ్యతిరేకమనే విమర్శించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జననాయకుడు కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.  నాయకుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ గ్రాండ్ అలయన్స్ అభ్యర్థుల తరఫున అనేక చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

**J & k – ELECTION POLLING:** రానున్న లోక్సభ ఎన్నికల్లో అత్యధిక ఓటు శాతం రాబట్టేందుకు జమ్మూ కాశ్మీర్ ఎన్నికల యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటోంది. పోలింగ్ కి ఐదు నుంచి ఏడు రోజుల ముందుగానే ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందేలా చూడాలని ఎన్నికల అధికారులు భూత్ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ కార్డులు పోగొట్టుకున్నవారు కూడా ఈ క్లిప్పుల ద్వారా తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లు, సీరియల్ నంబర్లను తేలిగ్గా తెలుసుకోగలుగుతారని ఆకాశవాణి జమ్మూ విలేఖరి తెలియజేశారు. దీని వల్ల సమయం. వృథా కాదని, ఓటింగ్ సరళంగా మారుతుంది. ప్రధాన ఎన్నికల అధికారి ఈ ఏర్పాట్లను పర్య వేక్షిస్తున్నారు. జమ్మూ, కాశ్మీర్ లోని ఐదు లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లకు విశ్వాసం కల్పించేందుకు అవాంఛనీయ ఘటనలు నివారించేందుకు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, జమ్ము కాశ్మీర్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడంతో పాటు, పెట్రోలింగ్, సెర్చ్ ఆపరేషన్లను విస్తృతం చేయనున్నారు.

**NOMINATIONS:** Telanganaలోని రాజకీయ పార్టీలు లోక్ సభ ఎన్నికలకు నామినేషన్లు నమోదు చేసేందుకు సమాయత్తమవుతున్నాయి. ఈ నెల 18వ తేదీన నోటిఫికేషన్ జారీతో నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు 29తో ముగుస్తుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మొత్తం 17 స్థానాలకు పోటీ చేస్తుండగా బిఆర్ఎస్, బీజేపీ అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి. 14 స్థానాల అభ్యర్థుల పేర్లను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు లేదా రేపు మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయనుంది.

**FPI DATA:** విదేశీ పోర్టు పోలియో పెట్టుబడిదారులు ఏప్రిల్ లో భారత స్టాక్ మార్కెట్లలో కొనుగోలు కొనసాగిస్తున్నారు జాతీయ సెక్యూరిటీస్ depository లిమిటెడ్ వెలువరించిన గణాంకాల ప్రకారం ఇంతవరకు ఏప్రిల్ మాసంలో విదేశీ పోర్ట్ఫోలియో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్లలో 13347 కోట్ల రూపాయల విలువచేసే స్టాక్స్ కొనుగోలు చేశారు స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రేటు పటిష్టంగా ఉంటుందన్న సూచన ద్రవ్యోల్బణం అదుపులో ఉండే స్థాయిలో ఉండడం కేంద్ర ప్రభుత్వంలో రాజకీయ స్థిరత్వం కేంద్ర బ్యాంక్ ద్రవ్య విధానాన్ని స్థిరీకరించిందన్న అభిప్రాయం మధ్య పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్లలో మరింతగా పెట్టుబడులు పెడుతున్నారు

**RAJASTHAN – ACCIDENT:** రాజస్థాన్లోని శిఖర్ జిల్లాలో ఈరోజు ఒక కారు ట్రక్కు ఢీకొన్న సంఘటనలో ఏడుగురు మరణించారు మృతుల్లో ఇద్దరు పిల్లలు ముగ్గురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది ఉత్తర ప్రదేశ్ లోని మీరటుకు చెందిన కారులో ఉన్న ప్రయాణికులు హిస్సార్ నుంచి సలాసార్ బాలాజీ ఆలయానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది కారులో వెంటనే మంటలు చెలరేగడంతో తలుపులు తెరుచుకోని కారణంగా ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారని పోలీసులు తెలియజేశారు.

**REV. ISRAEL- IRAN - GCC DUBAI STATEMENT:** మధ్య ఆసియా ప్రాంతంలో దేశాలన్నీ కూడా సంయమనం పాటించి యుద్ధాన్ని నివరించేందుకు ప్రయత్నించాలని గల్ఫ్ సహకార సమితి ఈరోజు పిలుపునిచ్చింది సమన్వయంతో సహకారాలతో దౌత్య పద్ధతుల ద్వారా ఆ ప్రాంతాల్లో భద్రత ఉండేలాగా చూడాలని జిసిసి ఉన్నత కార్యదర్శి యాసీన్ మొహమ్మద్ అల్బుదవి పిలుపునిచ్చారు అన్ని పక్షాలు కూడా సంయమనం పాటించాలని యుద్ధం మరింత తీవ్రమై ప్రాంతీయ స్థిరత్వానికి ప్రమాదం లేకుండా చూడాలని పౌరుల ప్రాణ నష్టం జరగకుండా నివారించాలని ఆయన పిలుపునిచ్చారు.

**REV. IPL CRICKET:** ఐపీఎల్ క్రికెట్లో ఈరోజు ముంబైలోని వాంఖేడే  స్టేడియంలో జరిగే మ్యాచ్లో ఈరోజు ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది ఈ మ్యాచ్ 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది.

**<u>FLIGHT</u>**: Indian Airline companies are likely to announce the suspention of flight operations to and from tel avive, esrail, A mid rising tensions between Iran and israil. Indias two measure airlines – Air India and Vistara have announced the avoidance of Iranian Air Space and are taking longer flight paths for their Europe and US operations to ensure the safety of passengers and crew. DESK---5

**REV. ISRAEL- IRAN - GCC DUBAI STATEMENT**

Secretary General of the Gulf Cooperation Council (GCC) Jasem Mohamed Albudaiwi has, in a statement, emphasised the importance of maintaining regional security through collaborative and diplomatic means. The statement urged all involved parties to exercise self-restraint to prevent further escalation that could endanger regional stability and civilian lives. He stressed the necessity of working together and pursuing diplomatic solutions to resolve disputes and ensure lasting security in the region. Highlighting the crucial role of the international community, Albudaiwi emphasised the potential dire consequences of further escalation.

**<>CB/VINOD KUMAR/MAIL/DUBAI/1308 HRS**

**RAJASTHAN - ACCIDENT**

In Rajasthan, seven people, including two children and three women, were killed in a collision between a car and a truck
in Sikar district today. Police said, the car passengers, all residents of Uttar Pradesh's Meerut, were going to Hisar from Salasar Balaji Temple when the accident occurred.